


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 86 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 86 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST FRI 6 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# మేరా...హుకుం...

# శివునికే... కంపుసెగ...




- శివయ్యకే శఠగోపం పెడుతున్న మున్సిపల్ కమీషనర్
- స్థానిక ఏమ్మెల్యే కు తెలియకుండానే అంత జరిగిందా...?
- ఏపీ డీప్యూటీ సి.ఎం. పవన్ కల్యాణ్ సనాతనం ముద్దు అంటారు.
- గూడెం లో సనాతన ధర్మానికే కంపుకొట్టిస్తున్న జనసేన ఏమ్మెల్యే
- కావాలనే అధికారులు హిందువులను రెచ్చగొడుతున్నారా..?
- శివాలయం పక్కనే టాయిలెట్స్?
- అభివృద్ధి పేరుతో హిందూ మనోభావాలపై దాడి!
- సులభ కాంప్లెక్స్‌లు ఉన్నా పింక్ టాయిలెట్స్ ఎందుకు?
- తాడేపల్లిగూడెంలో మున్సిపల్ అధికారుల కాసులు కక్కుర్తిపై ప్రజల ఆగ్రహం

వివరాలు 2లో..

తాడేపల్లిగూడెంలో శివాలయం సమీపంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు చేసిన ప్రయత్నం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. నిత్యం రద్దీగా ఉండే తాలుకా అఫీస్ పరిసర ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఇంచు మించూ ఇక్కడే ఉంటాయి... టౌన్ పోలీస్ స్టేషన్, ఎండీఓ ఆఫీస్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యలయం, ట్రజరీ కార్యలయాలు ఉంటాయి. అన్నా క్యాంటిన్ వెనుక వైపు సులభ కాంప్లెక్స్ ఉంది. మరోక సులభ కాంప్లెక్స్ కూతవేటు దూరం కోర్టు ప్రక్కనే ఉంది. ఈ ప్రాంతంలో రెండు సులభ కాంప్లెక్స్‌లు అందుబాటులో ఉండగా, పవిత్ర శైవ క్షేత్రానికి అతి సమీపంలో మరో నిర్మాణం అవసరమా? అన్న ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు. శివరాత్రి వంటి మహా పర్వదినం సమీపిస్తున్న వేళ, వేలాది భక్తులు తరలివచ్చే శివాలయానికి ఇలాంటి నిర్మాణ ప్రతిపాదనలు రావడం హిందూ సమాజ మనోభావాలను పరిగణనలోకి తీసుకున్నారా? అనే సందేహాలను పెంచుతోంది. ఇది అభివృద్ధి ఆలోచన కంటే, పరిస్థితుల అంచనాలో లోపమా? అనే చర్చకు దారి తీసింది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలు సందర్భాల్లో సనాతన ధర్మ పరిరక్షణపై స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాంటి రాజకీయ నేపథ్యం ఉన్న ప్రాంతంలో, స్థానిక జనసేన ఎమ్మెల్యేకు ముందుగా సమాచారం లేకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారా? లేక ప్రజాప్రతినిధులతో సంప్రదింపులే జరగలేదా? అన్నది స్పష్టత కావాల్సిన అంశం. ఇక్కడ అసలు సమస్య నిర్మాణం కాదని, స్థలం ఎంపిక, ప్రజల భావోద్వేగాలు, పరిశుభ్రత ప్రమాణాలు. ఇవన్నీ పక్కన పెట్టి ముందుకెళ్లడం వల్లే ఈ వివాదం ఉత్పన్నమైందని విశ్లేషకులు అంటున్నారు.

తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఫిబ్రవరి 05 :



## బొగ్గు గనిలో పేలుడు... 16 మంది మృత్యువాత

- మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
- ఘటనలో 16 మంది కార్మికులు మృతి
- మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

**పెన్ పవర్ డెస్క్:**మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్షై ప్రాంతం లోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, 16 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్-హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి

- మిగతా 2లో...



## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు

### ఢిల్లీలో వైసీపీ ఎంపీల మీడియా సమావేశం

- లడ్డూ నెయ్యిలో కొవ్వు ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్న వైసీపీ ఎంపీలు
- సీబీఐ, సిట్ నివేదికల్లో క్లీన్ చిట్ వచ్చిందని వెల్లడి
- సత్యశోధన పరీక్షకు సిద్ధమన్న టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
- రాజకీయ లబ్ధి కోసమే కూటమి విషప్రచారం చేస్తోందని ఆరోపణ
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ కుట్రలన్న వైసీపీ


- మిగతా 2లో...

# వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు మేమే చెల్లిస్తాం



- ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యమని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ ఉండదని కీలక హామీ
- వైసీపీ ప్రభుత్వంలో పెండింగులో ఉన్న బిల్లులు కూడా చెల్లిస్తామని భరోసా
- పరుగెత్తే నీటిని నిలిపి భూగర్భ జలాలు పెంచాలని సంఘాలకు సూచన
- ప్రత్యామ్నాయ పంటలతో రైతుల ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి

వివరాలు 2లో..



### పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో

## భారత్ 'వాయు' గర్జన

- పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో వాయుసేన భారీ విన్యాసాలు
- ఫిబ్రవరి 27న జైసల్మేర్‌లో 'వాయు శక్తి 2026' పేరిట ప్రదర్శన
- 'ఆపరేషన్ సిందూర్' తరహాలో సాగనున్న ఎక్సర్‌సైజ్
- రఫేల్, సుఖోయ్, తేజస్, మిగ్-29 యుద్ధ విమానాలతో ప్రదర్శన
- తొలిసారిగా మిగ్-21 లేకుండా జరగనున్న వైమానిక విన్యాసాలు

వివరాలు 2లో..

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో గత ప్రభుత్వ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు.

- మిగతా 2లో...

### నిరసనల మధ్య... రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం...

# విపక్షాల వాకౌట్



- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని ప్రసంగం
- మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తకంపై చర్చకు పట్టుబట్టిన విపక్షాలు
- ప్రధాని మాట్లాడుతుండగా నినాదాలు.. సభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష సభ్యులు
- వికసిత భారత్ లక్ష్యంగా దేశం ముందుకు సాగుతోందన్న ప్రధాని మోదీ
- భారత్‌తో వ్యాపారానికి ప్రపంచ దేశాలు ఆసక్తి చూపుతున్నాయని వ్యాఖ్య

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. గురువారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇస్తుండగా, విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

- మిగతా 2లో...



### వాణిజ్య ఒప్పందంపై త్వరలో

## ఉమ్మడి ప్రకటన

- రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన
- ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని వెల్లడి
- మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందన్న పీయూష్ గోయల్

- మిగతా 2లో...




## అహింసా వాది సరిహద్దు గాంధీ

మహాత్మా గాంధీజీ లాగే ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ అహింసా వాది. జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు. అందుకే అయన సరిహద్దు గాంధీగా పేరెన్నిక గన్నాడు. ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.... ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కాని సరిహద్దు గాంధీ అంటే కొంత మందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్‌లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్‌గా జన్మించాడు. "ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి" అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. "నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసా మార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను" అన్న ప్రతిజ్ఞతో 'కుదాయ్ కిద్మత్ గర్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతి కాముకుడు సరిహద్దు గాంధీ. "బాద్షా ఖాన్" గా కూడా సరిహద్దు గాంధీ పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమర యోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారాన్ని పొందిన తొలి భారతీయేతరుడు. "ఎర్రచొక్కాల ఉద్యమం" ప్రారంభించిన ప్రముఖుడు. ఆయన అనుచరులను "ఖుదాయీ ఖిద్మత్‌గార్" (భగవత్సేవకులు) అని పిలిచేవారు. అయన పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ భారత దేశంలో బ్రిటీష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య యోధుడు. 'బచా ఖాన్' గా ప్రసిద్ది చెందిన అయన మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు, మిత్రుడు, ఆయన భారత దేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ హత్యకు 40 సంవత్సరాల తరువాత జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు. వేలాది అహింసా పఠాన్‌ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయస్సులో, బచే ఉత్మాన్జై లోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో 'అంజుమాన్-ఇ ఇస్లా-ఇ అఫ్ఘనియా' (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), అలాగే 1927 లో యువత ఉద్యమమైన 'పాక్తున్ జిర్గా' స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత, పాష్తో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక 'పాక్తున్' (పాష్తున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం... గాంధీ 'సత్యాగ్రహం' సూత్రాలను గట్టిగా అవలంబించడం ద్వారా మాత్రమే, అని నిర్ధారణకు వచ్చాడు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంది. ఆయన 1920 లలో 'ఖుదై ఖిద్మత్గర్' (దేవుని సేవకులు) ను స్థాపించాడు. 1928 లో ఖాన్ మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీని కలుసు కున్నాడు. భారత కాంగ్రెస్ పార్టీతో సంబంధం కలిగి ఉన్నాడు. అతి త్వరలో ఆయన గాంధీకి అత్యంత సన్నిహితుడు అయ్యాడు. స్వతంత్ర, అవిభక్త, లౌకిక... హిందువులు, ముస్లింలు కలిసి శాంతితో జీవించే భారతదేశం గురించి కలలు కన్నాడు. 1931 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించినా, "నేను ఒక సాధారణ సైనికుడిని, ఖుదై ఖిద్మత్గర్... అల్లా సేవకునిగా మాత్రమే నేను సేవ చేయాలను కుంటున్నాను" అని చెప్పి సున్నితంగా తిరస్కరించాడు. అయన చాలాకాలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యుడిగా మాత్రం ఉన్నాడు. భారత భూభాగంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ పోరాడు తుండగా, అప్పటి వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ అని పిలువబడే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్లో భాగమైన ఆ దేశంలోని వాయువ్య ప్రాంతంలో లక్ష మందిని తుపాకులు వాడడానికి, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాత్మకంగా పోరాడడానికి ప్రతిజ్ఞ చేయడానికి ఒప్పించాడు. ఆ సైన్యాన్ని అల్లాహ్ సేవకులు ఖుదై ఖిద్మత్గర్ అని పిలిచాడు. లక్ష మంది ముస్లింలు అయన "ఖుదై ఖిద్మత్గర్" లేదా "అల్లాహ్ యొక్క సేవకులు" ఉద్యమంలో చేరారు. మహాత్మా గాంధీ తత్వాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఖాన్ వారికి వివరించి ఒప్పించాడు. బ్రిటీష్ పాలన ముగిసిన తరువాత భారత దేశాన్ని విభజించ కూడదని డిమాండ్ చేయడం ద్వారా, ఖాన్ ముస్లింలలో చాలా మందికి శత్రువుగా మారాడు. తన ప్రజల హక్కుల కోసం నిరంతరం ఆయుధాలు ఎత్తకుండా కష్టపడ్డాడు. గాంధీ మాదిరిగానే, గఫర్ ఖాన్ తన ప్రజల అభ్యున్నతి స్వాతంత్ర్య సాధన ద్వారానే సాధ్య మని నిజాయితీగా నమ్మాడు. ఖాన్ ప్రావిన్స్ లో పాఠశాలలను తెరిచాడు. మహిళలను సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి కృషి చేశాడు. తన అహింసా సైనికులను రోజుకు కనీసం రెండు గంటల సామాజిక పని చేయమని ప్రోత్సహించాడు. భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన భారత రాజకీయ నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. భారతదేశ రాజకీయ నాయకులతో మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతపు ముస్లిం లీడర్లు, ఆయన ముస్లింల ద్రోహి అని 1946 లో హత్యా ప్రయత్నం చేసారు. మొదటి నుంచి దేశ విభజనను వ్యతిరేకిస్తూ వచ్చిన ఖాన్ చివరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకే వదిలేశాడు. ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో దేశ విభజన తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సమావేశంలో గఫర్ ఖాన్‌తో పాటు మహాత్మాగాంధీ, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్‌లు పాల్గొనలేదు.

'మీకు అండగా నిలబడ్డాం. మీతో పాటు పఠాన్లు దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. సరిహద్దు ప్రాంత వాసులకు ద్వేషిగా మారాడు. దేశ విభజన ఆగలేదు. అబ్దుల్ గఫార్ ఖాన్ పరిస్థితి అగమ్యగోచరమయ్యింది. బాద్షా ఖాన్, అనుయాయులు, భారత పాకిస్తాన్ నాయకులు తీవ్రంగా ద్రోహం చేశారని భావించారు. కాంగ్రెస్ పార్టీని, భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ్ ఖాన్ అన్న ఆఖరి మాటలు, "మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు". అల్లర్లు, హింసతో ఏమీ సాధించలేమని, శాంతి, సౌభ్రాతృత్వాలతో సంపాదించింది శాశ్వతంగా మిగిలి పోతుందని పిలుపు నిచ్చాడు. ఇటు బ్రిటీష్ ఇండియాలో, అటు పాకిస్థాన్‌లో 27 ఏళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించిన సరిహద్దు గాంధీ అఫ్గానిస్థాన్‌లోని కాబూల్ నగరానికి వెళ్లి ప్రవాస జీవితం గడిపాడు. 1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గఫర్ ఖాన్ భారత్‌కు వచ్చాడు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చి అంతర్జాతీయ అవగాహన కింద ఇచ్చే 'జవహర్ లాల్ నెహ్రూ అవార్డు' అందుకున్నాడు. పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ 'మీరు బుద్ధుడిని మరచి పోయినట్లు గానే గాంధీని మరచి పోతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తుది శ్వాస విడిచేంత వరకు నమ్ముకున్న సిద్ధాంతానికే కట్టుబడి జీవించిన గఫర్ ఖాన్ పాకిస్థాన్‌లోని పెషావర్‌లో 1988, జనవరి 20వ తేదీన ఆయన మరణించారు.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు

- మొదటి పేజి తరువాయి

ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, ఇందులో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, భగవంతుడి ముందు వారు మోకరిల్లే వరకు తమ యుద్ధం ఆగదని హెచ్చరించారు. నెయ్యి పేరుతో పామాయిల్, ప్రమాదకరమైన రసాయనాలు వాడి భక్తుల మనోభావాలను, ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవహారంపై మాట్లాడేటప్పుడు తాము అన్ని పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకురావడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల సమావేశం అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో పవన్ మాట్లాడారు. పవన్ కల్యాణ్ తన ఆరోపణలకు సంబంధించిన గణాంకాలను కూడా మీడియా ముందుంచారు. "తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) ఓ నిర్దిష్ట కంపెనీ 59.70 లక్షల కిలోల నెయ్యి సరఫరా చేసినట్లు అధికారికంగా లెక్కలు చూపింది. కానీ, మా వద్ద ఉన్న ఆధారాల ప్రకారం, అదే కంపెనీ 58 లక్షల కిలోలకు పైగా పామాయిల్, దానికి సంబంధించిన ప్లాంట్ బేస్డ్ ఉత్పత్తులను కొనుగోలు చేసింది. అంతేకాకుండా, సుమారు 1.70 లక్షల నుంచి 2 లక్షల కిలోల వరకు రసాయనాలను కూడా కొనుగోలు చేసినట్లు ఆన్ రికార్డ్ ఆధారాలున్నాయి. నెయ్యి సరఫరా చేస్తున్నామని చెప్పి, పామాయిల్, రసాయనాలు కొనుగోలు చేయడం వెనుక ఉన్న మతలబు ఏంటి? ఇది కల్తీ నెయ్యి కాదు, కల్తీ వనస్పతి, కల్తీ పామాయిల్" అని పవన్ వివరించారు. ఈ కుంభకోణం కేవలం తిరుమలతోనే ఆగిపోలేదని, అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి కూడా ఇక్కడి నుంచి పంపిన లక్ష లడ్డూలు సైతం ఈ కల్తీ నెయ్యితో తయారు చేసినవేనని పవన్ ఆరోపించారు. దేశమంతా ఎంతో పవిత్రంగా జరుపుకున్న కార్యక్రమానికి సైతం కల్తీ లడ్డూలు పంపి హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వానికి దేవుడిపై, హిందూ సంప్రదాయాలపై పగ ఉందని, అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని పవన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. "వీరికి ఏడుకొండల స్వామిపై ఎందుకో పగ. ఏడు కొండలు ఎందుకు, రెండు చాలు అన్న చరిత్ర వీరిది. వీరు వ్యక్తులపై, ప్రత్యర్థులపై కాదు, ఏకంగా భగవంతుడిపైనే పగబట్టారు. ఈ కుట్ర వెనుక ఉన్న వారి వారసత్వం, వారి పరంపర ఎలాంటిదో ప్రజలు గమనించాలి. అందుకే ఈ అంశాన్ని సరిదిద్ది, వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. "గత ఐదేళ్లలో, అంటే 2019 నుంచి 2024 వరకు, రాష్ట్రంలో వైసీపీ పాలనలో హిందూ ధర్మానికి, దేవాలయాలకు తీరని అపచారాలు జరిగాయి. ఇవి చాలా సున్నితమైన అంశాలు. మత విశ్వాసాలతో ముడిపడి ఉన్న విషయాలపై ఆనాటి ప్రభుత్వ పెద్దలు చూపిన నిర్లక్ష్యం, వారి బాధ్యతారాహిత్యం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, రామతీర్థంలో సాక్షాత్తూ శ్రీరామచంద్రమూర్తి విగ్రహ శిరచ్ఛేదనం జరిగితే, దాన్ని ఎవరో ఆకతాయి చేసిన పనిగా తేల్చేశారు. పిఠాపురంలో దేవతా విగ్రహాలకు అశుద్ధం పూస్తే, దానిని ఎవరో పిచ్చోడి చర్యగా చిత్రీకరించి చేతులు దులుపుకున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ వారి ఆలయంలో వెండి సింహాలు మాయమైతే, 'అవి పోతే ఇంకొకటి కొంటాం, వాటితో ఏమైనా మేడలు, మిద్దెలు కడతామా?' అని అప్పటి మంత్రులు ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడారో ప్రజలు మర్చిపోలేదు. ఇక అంతర్వేదిలో పవిత్రమైన రథం కాలిపోతే, దాన్ని మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పనిగా తేల్చేసి కేసును పక్కన పెట్టేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినా, ఆనాటి ప్రభుత్వంలో ఒక్కరు కూడా బాధ్యతగా మాట్లాడటం గానీ, కఠిన చర్యలు తీసుకోవడం గానీ చేయలేదు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇలాంటి పాత విషయాలపై ఆరోపణలు, విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందాల్సిన అవసరం మాకేముంటుంది? మా దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి కాబట్టే ఈ విషయాలను ప్రస్తావిస్తున్నాం. జరిగిన వాస్తవాలు మాకు తెలిసి కూడా ప్రజలకు చెప్పకపోతే, భవిష్యత్తులో వారే మమ్మల్ని నిలదీస్తారు, 'మీకు తెలిసినా ఎందుకు మౌనంగా ఉన్నారు?' అని అడుగుతారు. అందుకే బయటకు వచ్చి మాట్లాడుతున్నాం.

గత ఐదేళ్లలో హైందవ సంస్కృతి, మన ధర్మంపై వైసీపీ ప్రభుత్వం తరచుగా దాడులకు, అపవిత్ర కార్యాలకు తెగబడింది. అందుకే దీనిపై మాట్లాడాల్సిన, ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం జరిగిన తప్పులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, ఎదురు మాపైనే విమర్శలు చేస్తున్నారు. ఒకటే విషయాన్ని స్పష్టంగా చెప్తున్నాను... భగవంతుడి మీద పగ పెట్టుకున్నవాడు ఎవడైనా సరే సర్వనాశనం అయిపోతాడు. చరిత్రలో అలా బతికి బట్ట కట్టిన దాఖలాలు కూడా లేవు. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలి" అని పవన్ తీవ్ర హెచ్చరికలు చేశారు.

# శివ శివ... ఏంత అపచారం..!

- మొదటి పేజి తరువాయి

తాడేపల్లిగూడెం పట్టణంలో మున్సిపల్ అధికారుల తాజా నిర్ణయం ప్రజా ఆగ్రహానికి దారి తీస్తోంది. పట్టణంలోని అత్యంత కీలకమైన తాలూకా ఆఫీస్ సెంటర్ ప్రాంతంలో రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎండిఓ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వంటి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న చోట... ఇప్పటికే రెండు సులభ కాంప్లెక్స్‌లు ప్రజలకు సేవలందిస్తున్నాయి. అయినా సరే, అదే ప్రాంతంలో మళ్లీ పింక్ టాయిలెట్స్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు సన్నాహాలు చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### పవిత్ర శివాలయానికి అవమానమా?

ఈ ప్రతిపాదిత నిర్మాణ స్థలం ఒక వైపు శివాలయం, మరో వైపు అన్న క్యాంటీన్ మధ్యలో ఉండటం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ముఖ్యంగా త్వరలో మహా శివరాత్రి పర్వదినం రానుండటంతో వేలాది భక్తులు శివాలయానికి తరలివచ్చే పరిస్థితి ఉంది. అలాంటి పవిత్రమైన శైవ క్షేత్రానికి అతి సమీపంలో టాయిలెట్స్ నిర్మించడం హిందువుల మనోభావాలను నేరుగా దెబ్బతీసే చర్యగా భక్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఇది అభివృద్ధి కాదు... ఇది హిందూ ధర్మంపై అవమానం" అని వారు మండిపడుతున్నారు.

### అన్న క్యాంటీన్ పక్కనే మరుగుదొడ్లా...?

ఇంకో వైపు, రోజుకు మూడు పూటలు వందలాది మంది పేదలు, కూలీలు అన్న క్యాంటీన్‌లో ఆహారం పొందుతున్నారు. అలాంటి ఆహార కేంద్రానికి అతి దగ్గరలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తే పరిశుభ్రత, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోందని



ప్రజలు హెచ్చరిస్తున్నారు.

### అవసరమా? లేక కాసుల కక్కుర్తియా? :

ఇప్పటికే రెండు సులభ కాంప్లెక్స్‌లు అందుబాటులో ఉన్న ప్రాంతంలో మళ్లీ మూడోసారి టాయిలెట్స్ నిర్మించాలన్న ఆలోచన వెనుక ప్రజా అవసరం కంటే అధికారుల కాసుల కక్కుర్తే ప్రధాన కారణంగా కనిపిస్తుందని..? పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత లేకుండా, ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా తీసుకుంటున్న ఈ తరహా నిర్ణయాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ చేపట్టిన నిర్మాణం వెంటనే ఆపివేయాలని స్థానికులు, భక్తులు డిమాండ్ చేస్తూన్నారు.

### స్థానికుల డిమాండ్ ఇదే...:

ఈ మొత్తం వ్యవహారం హిందూ మనోభావాలకు తీవ్ర భంగం కలిగించేలా ఉందని, వెంటనే ఈ పింక్ టాయిలెట్స్ నిర్మాణాన్ని నిలిపివేసి, ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ వివాదాస్పద నిర్ణయంపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

శివాలయం సమీపంలో టాయిలెట్స్ ప్రతిపాదనపై అభ్యంతరాలు తాడేపల్లిగూడెం తాలూకా ఆఫీస్ సెంటర్ పరిధిలో శివాలయం సమీపంలో పింక్ టాయిలెట్స్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు చేసిన ప్రతిపాదనపై భక్తులు, స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు సులభ కాంప్లెక్స్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ, మరో నిర్మాణం అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు.

ప్రత్యేకంగా మహా శివరాత్రి సమీపిస్తున్న నేపథ్యంలో, పవిత్ర ఆలయానికి అతి దగ్గరలో ఈ ప్రతిపాదన రావడం హిందూ భక్తుల భావోద్వేగాలను ప్రభావితం చేస్తోందని వారు పేర్కొంటున్నారు. అలాగే అన్న క్యాంటీన్ సమీపంలో ఉండడం వల్ల పరిశుభ్రత, ఆరోగ్యపరమైన అంశాలపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు జరిగాయా? అనే అంశంపై స్పష్టత లేదని స్థానికులు అంటున్నారు. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలించాలని వారు మున్సిపాలిటీని కోరుతున్నారు.

**కొసమెరుపు ఏంటంటే...అభివృద్ధి పేరుతో ధర్మాన్ని, ఆరోగ్యాన్ని, ప్రజాభిప్రాయాన్ని తాకట్టు పెట్టే నిర్ణయాలు తాడేపల్లిగూడెంలో కొనసాగుతాయా? లేదా నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగామున్సిపల్ కమీషనర్ ఉంటుందా..? లేదా ప్రజా ఆగ్రహానికి గురి అవుతారా అన్నది వేచి చూడాల్సిందే...**

## వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు మేమే చెల్లిస్తాం

రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యతను నీటి వినియోగదారుల సంఘాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లించే బాధ్యత తమదేనని ఆయన కీలక హామీ ఇచ్చారు. గురువారం అమరావతిలో నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నీటి భద్రత అందరికీ అవసరం కానీ, దాని సంరక్షణపై చాలా మందికి శ్రద్ధ లేదు. పరుగెత్తే నీటిని నిలపాలి, నడిచే నీటిని జలాశయంగా మార్చాలి. అప్పుడే భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది" అని సూచించారు. రాష్ట్రంలో ఉన్న 40 జీవనదుల నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే కరవు అనే మాటే వినిపించదని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న రాష్ట్రాన్ని, ఇప్పుడు రైతులకు అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తున్నామని తెలిపారు. సాగునీటి సంఘాలకు నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగిస్తున్నందున, చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చూడాల్సిన బాధ్యత వాటిపైనే ఉందని సీఎం దిశానిర్దేశం చేశారు. నీటి పన్నులు వసూలు చేసుకుని, ఆ నిధులతో కాలువల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టవచ్చని సూచించారు. రాష్ట్రంలో 6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఖరీఫ్, రబీ సీజన్లకు సరైన సమయంలో నీరందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తూ, భూగర్భ జలాల పెంపు, కాలువలు, ప్రాజెక్టుల నిర్వహణలో సంఘాలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### నిరసనల మధ్య... రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం...

# విపక్షాల వాకౌట్

పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు అడ్డంకి కలిగించి, చివరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సభ నుంచి వాకౌట్ చేశారు. మాజీ సైన్యాధిపతి జనరల్ ఎం.ఎం. నరవణే తన ఆత్మకథలో రాసిన కొన్ని కీలక అంశాలపై లోక్‌సభలో చర్చకు అనుమతించకపోవడమే ఈ గందరగోళానికి ప్రధాన కారణం. 2020లో చైనాతో సరిహద్దు ఘర్షణల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందలేదని నరవణే పేర్కొన్నారని, ఆ భాగాలను చదివి వినిపించేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీకి అవకాశం ఇవ్వలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇదే అంశంపై గత మూడు రోజులుగా లోక్‌సభ దద్దరిల్లుతోంది. బుధవారం లోక్‌సభలో మహిళా ఎంపీలు ప్లకార్డులతో నిరసన తెలపడంతో సభ వాయిదా పడి, ప్రధాని ప్రసంగం నిలిచిపోయింది.

ఇవాళ రాజ్యసభలోనూ విపక్షాలు భగ్గుమన్నాయి. రాజ్యసభలో విపక్షాల నినాదాలు, అల్లరి మధ్యే ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగించారు. 'వికసిత భారత్' నిర్మాణంలో దేశం సరైన దిశలో వేగంగా పయనిస్తోందని అన్నారు. "గత కొన్ని సంవత్సరాలు దేశ వేగవంతమైన అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచాయి. ప్రతి రంగంలోనూ ఇది మార్పుల యుగం" అని పేర్కొన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు వృద్ధాప్యంలోకి వెళుతుంటే, యువశక్తితో ఉరకలేస్తున్న భారత్ ప్రపంచానికి కొత్త ఆశను అందిస్తోందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ, ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా సాగుతోందని ధీమా వ్యక్తం చేశారు.

అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ పెరిగిందని, ఇటీవలే 9 కీలక వాణిజ్య ఒప్పందాలు కుదిరాయని ప్రధాని తెలిపారు. ముఖ్యంగా యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. గత కొన్నేళ్లుగా చేపట్టిన సంస్కరణల కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పుడు భారత్‌తో వ్యాపారం చేయడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు విపక్ష సభ్యులు 'విపక్ష నేతను

మాట్లాడనివ్వండి', 'నియంతృత్వం నశించాలి' వంటి నినాదాలతో హోరెత్తించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ, విపక్ష నేత మల్లికార్జున ఖర్గేపై సరదాగా వ్యాఖ్యలు చేశారు. "ఖర్గే జీ వయసు, సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని ఆయన కూర్చునే నినాదాలు చేసేందుకు అనుమతి ఇవ్వాలి" అని ప్యానెల్ స్పీకర్‌ను కోరుతున్నట్లు చమత్కరించారు. ఈ క్రమంలో విపక్షాలు సభ నుంచి నిష్క్రమించాయి. పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విపక్షాలు ఆరోపిస్తుండగా, అభివృద్ధి అజెండానే తమకు ముఖ్యమని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

## బొగ్గు గనిలో పేలుడు... 16 మంది మృత్యువాత

- మొదటి పేజి తరువాయి

ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన ఉంటుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఇది మొదటి అంకమని ఆయన అన్నారు. రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన వెలువడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని పీయూష్ గోయల్ అన్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందని వెల్లడించారు. ఉమ్మడి ప్రకటన వెలువడిన అనంతరం, భారతదేశంపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వును విడుదల చేస్తుంది.

మూడు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడడం తెలిసిందే. అనంతరం ట్రంప్ "భారతదేశానికి చెందిన ఉత్పత్తులపై ఇక నుంచి అమెరికాలో 18 శాతం సుంకాలు మాత్రమే ఉంటాయి" అని పోస్టు చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలిపినట్టు ప్రకటించారు.

## పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో భారత్ 'వాయు' గర్జన

భారత వాయుసేనద తన సైనిక శక్తిని, వ్యూహాత్మక సంసిద్ధతను ప్రదర్శించేందుకు సిద్ధమైంది. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఫిబ్రవరి 27న 'వాయు శక్తి 2026' పేరిట భారీ వైమానిక విన్యాసాలు నిర్వహించనుంది. గతంలో సరిహద్దు దాటి ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన 'ఆపరేషన్ సిందూర్' తరహాలో ఈ విన్యాసాలను రూపొందించారు. ఈ ప్రదర్శన ద్వారా భారత వాయు శక్తి సామర్థ్యాలు మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించనున్నాయి. ఈ విన్యాసాల్లో వందకు పైగా విమానాలు పాల్గొననున్నాయని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. రఫేల్, సుఖోయ్-30, తేజస్, మిగ్-29, జాగ్వార్, మిరాజ్-2000, హాక్ వంటి యుద్ధ విమానాలు లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించనున్నాయి. వీటితో పాటు స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ప్రచండ్ అటాక్ హెలికాప్టర్ కూడా రాకెట్లను ప్రయోగిస్తుంది. వాయుసేన నుంచి వైదొలిగిన మిగ్-21 విమానం ఈ తరహా విన్యాసాల్లో కనిపించకపోవడం ఇదే తొలిసారి. ఒక కృత్రిమ యుద్ధ వాతావరణాన్ని సృష్టించి, ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (xూజజూ) ద్వారా ఈ మొత్తం విన్యాసాలను పర్యవేక్షించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ విమానాలు, క్షిపణుల గమనాన్ని గుర్తించింది ఈ వ్యవస్థే. ఈ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా సి-295 రవాణా విమానం మొదటిసారిగా రాత్రిపూట అసాల్ట్ ల్యాండింగ్ డ్రిల్ నిర్వహించనుంది. సి-130జె సూపర్ హెర్క్యులస్ విమానం చిన్న రన్‌వేపై ల్యాండ్ అయి, గరుడ్ కమాండోలను దించి, వెంటనే టేకాఫ్ అవుతుంది. ఈ విన్యాసాల గురించి పాకిస్థాన్‌కు ముందస్తు సమాచారం అందించినట్లు, 'నోటీస్ టు ఎయిర్‌మెన్' జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పలువురు వీఐపీలతో పాటు, ఢిల్లీలోని సుమారు 40 మిత్రదేశాల రాయబార కార్యాలయాల అధికారులు కూడా హాజరుకానున్నారు.

## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలను వైసీపీ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, సీబీఐ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని వారు తెలిపారు. ఉండవల్లిలో కూటమి నేతలు చేసిన విమర్శలకు కౌంటర్‌గా గురువారం ఢిల్లీలో వైసీపీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి మీడియా సమావేశం నిర్వహించారు. రాజకీయ ప్రయోజనాల కోసం భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారంటూ వచ్చిన ఆరోపణలపై సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి, అందులో నిజం లేదని తేల్చిందని వైసీపీ నేతలు గుర్తుచేశారు. ఆ తర్వాత సీబీఐ కూడా అదే నిర్ధారణకు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, కూటమి ప్రభుత్వం కావాలనే విషప్రచారం చేస్తూ, ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని వారు ఆరోపించారు.

### ఏ ప్రమాణానికైనా సిద్ధం: వైవీ సుబ్బారెడ్డి

టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తనపై చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని, ఎలాంటి పరీక్షకైనా తాను సిద్ధమని సవాల్ విసిరారు. "నేను టీటీడీ ఛైర్మన్‌గా ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే పనులు చేయలేదు. స్వామివారి సాక్షిగా ఏ ప్రమాణం చేయడానికైనా నేను రెడీ. అవసరమైతే దేవుడి ముందు సత్యశోధన (పాలిగ్రాఫ్) పరీక్షకు కూడా సిద్ధంగా ఉన్నాను" అని ఆయన స్పష్టం చేశారు. నెయ్యి సరఫరాను పెంచేందుకే నిబంధనలు సవరించామని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడలేదని వివరించారు. వివాదాస్పదమైన 'బోలె బాబా' కంపెనీ సరఫరా నిబంధనల సవరణకు ముందే జరిగిందని, అది కూడా టీడీపీ హయాంలోనే మొదలైందని గుర్తుచేశారు. తనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న చిన్న అప్పన్న తన పీఏ కాదని, కేవలం ఏపీ భవన్‌లో లైజన్ ఆఫీసర్ మాత్రమేనని ఆయన తేల్చిచెప్పారు.

### దేవుడిని రాజకీయాలకు వాడుకుంటున్నారు: మిథున్ రెడ్డి

వైసీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం పవిత్రమైన వెంకటేశ్వర స్వామిని కూడా వాడుకుంటున్నారని, ఇది ఘోరమైన తప్పని విమర్శించారు. "సిట్ నివేదిక చంద్రబాబు ఆరోపణలు అబద్ధమని తేల్చింది. దాన్ని జీర్ణించుకోలేక ఇప్పుడు మళ్లీ కొత్త కమిటీలు వేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి గారు వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు. అలాంటి వ్యక్తిపై ఇలాంటి నీచమైన ఆరోపణలు చేయడం దుర్మార్గం" అని మిథున్ రెడ్డి అన్నారు.

### వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ కుట్ర: గురుమూర్తి

తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ.. సీబీఐ, సిట్ నివేదికలు టీడీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని, అందుకే ఆ నివేదికలను పక్కనపెట్టి మళ్లీ కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. "ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గత జనవరి నుంచి టీటీడీ ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు" అని ఆరోపించారు.

తమ ప్రభుత్వ హయాంలో ఆరోపణలు రాగానే 'బోలె బాబా' కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామని, కానీ ఇప్పుడు కావాలనే పాత విషయాలను తవ్వి తీస్తున్నారని విమర్శించారు. దేవుడితో రాజకీయాలు చేసేవారికి తగిన శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. దర్యాప్తు సంస్థల నివేదికలను గౌరవించి, అసత్య ప్రచారాలను వెంటనే ఆపాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.

# శిధిలమైన పట్టించుకోరు...!



✷ చోదక జర భద్రం

**అల్లవరం,పెన్ పవర్, ఫిబ్రవరి 05:** మండలం లోని తూర్పులంక లో మురుగు కాలవ పై వంతెన ప్రమాదకరంగా మారింది వంతెనకు ఇరువైపులా రెయిలింగ్ పాడైపోవడంతో ప్రయాణికులు అవస్థలు తప్పడం లేదు.

పాఠశాలలకు చెందిన బస్సులు నిత్యం ఈ వంతెనపై రాకపోకలు సాగించి ఉన్నాయి.కొన్నేళ్లగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ పట్టించుకునే వారు లేరు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వంతెనకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు


# పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా




## క్యాంపు కార్యాలయంలో కార్మిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష

- ✷ పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాల పెంపుపై సీఎం దిశానిర్దేశం
- ✷ జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటాబేస్ రూపకల్పనకు ఆదేశం
- ✷ గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికుల ఆదాయాలు పెరిగేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచన

**అమరావతి/కాకినాడ పెన్ పవర్, ఫిబ్రవరి 5:**క్యాంపు కార్యాలయంలో కార్మిక శాఖపై ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు గురువారం సమీక్ష నిర్వహించారు. పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను కార్మికుల్లో పెంచేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు.జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల సమగ్ర డేటాబేస్‌ను రూపొందించి భవిష్యత్ ప్రణాళికలకు ఉపయోగపడేలా చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కార్మికులు విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొందుతూ మెరుగైన ఆదాయాలు సంపాదించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. కార్మికులను నైపుణ్యం పోర్టల్‌కు అనుసంధానించి, వివిధ కోర్సులు అభ్యసించే విధంగా చర్యలు తీసుకుని వారి విద్యార్హతలు పెంచాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో పాటు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జిల్లాలో 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి





- ✷ సి, డి గ్రేడు వచ్చిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ✷ పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు లక్ష్యంగా కృషి చేయాలి..
- ✷ జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 05:**పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు జిల్లాలో అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లోని విధానగౌతమి సమావేశ మందిరంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థుల జీఎఫ్ఎల్ఎన్ ప్రగతి,పదో తరగతి కార్యాచరణ ప్రణాళిక,వెనుకబడిన విద్యార్థులను మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలపై ఎంఈవోలు,హెచ్ఎంలు,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తోందన్నారు.గత ఏడాది డిసెంబర్ 6 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం మార్చి 15 వరకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా సబ్జెక్టుల వారీగా సిలబస్ పూర్తి చేయడం, ప్రతిరోజూ స్లిప్ టెస్టులు నిర్వహించడం ద్వారా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించ వచ్చని తెలిపారు. ముఖ్యంగా సి, డి గ్రేడు వచ్చిన విద్యార్థులపై ఉపాధ్యా యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అన్ని మండలాల ఎంఈవోలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమిష్టిగా పనిచేసి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు.ఇందుకోసం సబ్జెక్టుల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు.అలాగే 1 నుంచి 5 తరగతులు చదువుతున్న విద్యార్థులందరూ కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జీఎఫ్ఎల్ఎన్ పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళిక భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ ప్రణాళిక ద్వారా ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల వారి ఏకాగ్రతతో పాటు మానసిక స్థైర్యం పెరుగుతుందని చెప్పారు. దీని ద్వారా మార్కుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాకినాడ, పెద్దాపురం డీవైఈవోలు కె.వి.వి. సత్యనారాయణ,శర్మ,డీసీఈజీ ఎం. వెంకటరావు, ఏసీ రమణి, ఏడి శ్రీరాం, అన్ని మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ హెడ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# కాజులూరు మండలంలో రూ.49.50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





- ✷ గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం
- ✷ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 5:**రామచంద్రపురం నియోజకవర్గం లో గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలిపారు.గురువారం కాజులూరు మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు.మొదటగా మొగలిపాలెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి,కూటమినాయకుల సమక్షంలో వాసంశెట్టి సత్యం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం బంధనపూడి ఎస్సీ పేటకు వెళ్లే పొలంగట్టుపై రోడ్డు నిర్మాణానికి సర్పంచ్, ఏఎంసీ చైర్మన్ దేగల సత్యనారాయణ, ఎంపీడీవో జె.రాంబాబు,కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), జక్కన రాజేష్,సలాది సాయిబాబు తదితరుల సమక్షంలో శంకుస్థాపన చేశారు.గ్రామంలోని శ్మశాన వాటిక సమీపంలో మరో సీసీ రోడ్డు నిర్మాణానికి వాసంశెట్టి సత్యం,చుండ్రు వీర్రాజు చౌదరి, కోట తాతబ్బాయి తదితరులు కొబ్బరి కాయ కొట్టారు.అనంతరం శ్మశాన వాటిక నుంచి స్నానాల రేవుకు వెళ్లే మార్గంలో గ్రావెల్ రోడ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా, సంబంధిత అధికారులతో వాసంశెట్టి సత్యం మాట్లాడారు.రెండు రోజుల్లో గట్టు చదును చేసి గ్రావెల్ రోడ్డు పనులకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అంచనాలు (ఎస్టిమేట్లు) తక్షణమే పంపించాలని గ్రామ కార్యదర్శి సీహెచ్ శివకుమార్‌కు సూచించారు.ఈ సందర్భంగా ఆయన చొరవకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బంధనపూడి గ్రామంలో మూడు అభివృద్ధి పనులకు రూ.37 లక్షలు మంజూరు చేశారు. అనంతరం మతుకుమిల్లి గ్రామంలో సర్పంచ్ పెట్టా వీరనాయుడు తో కలిసి వాసం శెట్టి సత్యం కొబ్బరి కాయ కొట్టారు.రెండు రోడ్డు పనులకు రూ.12.50 లక్షలు మంజూరు చేయగా,మొత్తం రూ.49.50 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ పనుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని,ప్రజలకు నిత్యావసర అవసరాలు సులభంగా చేరుతాయని వాసంశెట్టి సత్యం తెలిపారు.గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో రామచంద్రపురం నియోజకవర్గానికి ఇటీవలే సుమారు రూ.200 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరైనట్లు గుర్తు చేశారు. అభివృద్ధి,సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు పంచాయతీ వద్దనున్న రామాలయానికి ఎటువంటి నిధులు మంజూరు కావడం లేదని సత్యం కు వివరించారు.దాంతో మీరంతా రెండు రోజుల్లో పార్టీ కార్యాలయంకి వచ్చి

లెటర్ ఇవ్వాలని సూచించారు. గుడికి సంబంధించి ఎండోమెంట్ కమీషనర్ తో మాట్లాడుతానని భరోసా ఇచ్చారు. అలాగే గ్రామంలో పూర్తి చేసిన సీసీ రోడ్డు కు సంబందిత కాంట్రాక్టర్ బెర్మలు వేయలేదని మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం కు ఫిర్యాదు చేశారు. తక్షణమే సీసీ రోడ్డు బెర్మలు పూర్తి చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.కాంట్రాక్టర్లు పని పూర్తి గా చేయాల్సిందే!వర్క్ విషయంలో ఎవర్ని ఉపేక్షించేది లేదని సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ శంకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు,నియోజకవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి, శలపాక సర్పంచ్ పోతుల గనిరాజు,మతుకు మిల్లి సర్పంచ్ పెట్టా వీరనాయుడు, ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి,చుండ్రు వీర్రాజు చౌదరి, బొండా వెంకన్న,అంగర కృష్ణ, రెడ్డి శేషారావు,గ్రామ అధ్యక్షులు యర్రంనీడి గోవిందు,సలాది సాయిబాబు, కోకా హరి, నెక్కుంటి పెదబాబు,పోతు జ్యోతి కుమార్,పోతురాజు భీమారావు, కంచుమర్తి బాబురావు,బొండా వెంకట నరసింహ నాయుడు,వల్లు అర్జున్, వనుం వీరబ్రహ్మం, ఖండవల్లి శ్రీనివాస్, అధికారులు,పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసీఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# జగ్గంపేటలో 162 కేజీల గంజాయి పట్టివేత





**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** గూడ్స్ ఆటోలో అనుమానం రాకుండా గంజాయి ఉంచి అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. దీనికి సంబంధించి జగ్గంపేట పోలీసు సర్కిల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు మాట్లాడుతూ ఒడిశా నుంచి శ్రీసత్యసాయిజిల్లాకు గంజాయి తరలిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో బుధవారం జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు ఈగల్ వింగ్ టీమ్ తో కలిసి జగ్గంపేట మండలం జె.కొత్తూరు కనకదుర్గమ్మ ఆలయం సమీపంలో గంజాయి తరలిస్తున్న గూడ్స్ ఆటోను నిలుపుదల చేసి పరిశీలించగా అందులో 80 ప్యాకెట్లలో 162.075కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి గంజాయిని, రూ.లక్ష నగదు, వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న మేకల ప్రకాష్, అవుల శ్రీనివాసులు, ధనియ్యల అంజమ్మ, మేకల శ్యామలను అరెస్టు చేశారు. గంజాయి విలువ రూ.81,03,750 ఉంటుందన్నారు. గంజాయి, ఆటో వాహనం, సెల్ ఫోన్, నగదు కలిపి మొత్తం సొత్తు విలువ రూ.82,48,750 ఉంటుందని తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సుధాకర్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన జగ్గంపేట ఎస్ఐ రఘునాధరావు అభినందించారు. ఈసమావేశంలో సీఐ వైఆర్ కె శ్రీనివాస్, ఎస్ఐ రఘునాధరావు, సిబ్బంది ఉన్నారు.

## అందరికీ నమస్కారం

## "సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం"



**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 5:**కాజులూరు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 100 శాతం రాయితీపై అందించే బ్రోమోడయోలోన్ ఎలుకల మందును ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాజులూరు మండలానికి మొత్తం 84 కిలోల బ్రోమోడయోలోన్ మందు కేటాయించారని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సామూహికంగా ఎలుకల నివారణ చర్యలు చేపట్టి పంట నష్టాన్ని తగ్గించుకోవాలని ఆయన కోరారు.

## తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వాడి హిందువుల మనోభావాలు దెబ్బతీసారు

**జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్**




**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 05:** గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో రకమైన స్కాములు చేసి కోట్ల రూపాయలు దోచేశారని అంతటితో ఆగకుండా హిందువుల పవిత్ర దైవమైన తిరుమల శ్రీవారి లడ్డును సైతం కల్తీ నెయ్యి ద్వారా అవినీతికి పాల్పడ్డాడని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆరోపించారు. గురువారం జగ్గంపేటలోని కాపు కళ్యాణమండపం నందు తుమ్మలపల్లి రమేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిట్ నివేదికలో కెమికల్ యాసిడ్ శ్రీవారి లడ్డులో వాడినట్లు నివేదికలు వచ్చిన సరే వైసీపీ ప్రభుత్వం ఇంకా తామేమి తప్పు చేయలేదంటూ బుకాయిస్తుందన్నారు. దమ్ముంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, అప్పటి టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అండ్ వైసీపీ బ్యాచ్ కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తిరుపతి లడ్డులో మేము ఏ విధమైన అవినీతి, కల్తీకి పాల్పడలేదని ఆ దేవునిపై ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. క్రైస్తవ మతస్థుడైన జగన్మోహన్ రెడ్డి అన్ని మతాలను గౌరవించవలసిన బాధ్యత తనపై ఉందని హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించడం సరికాదని తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట మండల అధ్యక్షులు మరిసే రామకృష్ణ, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు గవర సుధాకర్, కిర్లంపూడి మండల అధ్యక్షులు గంధం ప్రభాకర్, గండేపల్లి మండల అధ్యక్షుడు గోన శివ, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, తిరుమలాయపాలెం ఎంపీటీసీ చక్రారావు, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరరావు, కాయల మణికంఠ, గోకేడ ప్రసాద్, పాలెం బాబి,గోకేడ పండు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ గ్రామ, అనుబంధ కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియ పరిశీలన



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న వైసిపి గ్రామ, అనుబంధ కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియను గురువారం మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం, రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, కాకినాడ జిల్లా ఇంటిలెక్చువల్ అధ్యక్షులు అవసరాల పార్థసారథి, వాణిజ్య విభాగం అధ్యక్షులు కరటూరి వీర్రాజు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జగ్గంపేట మండలం ఉపాధ్యక్షుడు భూమాడి గణపతి రావు, డిజిటలైజేషన్ మేనేజర్ గడ్డం సురేంద్ర, గండేపల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడు రామకుర్తి మంజునాథ్, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గొల్లవిల్లి రామకృష్ణ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# "సైబర్ క్రైమ్స్ & డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్" అనే అంశం పై 3 రోజులు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 5:**గండేపల్లి మండలం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సైబర్ సెక్యూరిటీ విభాగం వారి ఆధ్వర్యంలో "సైబర్ క్రైమ్స్ & డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్" అను అంశంపై 3 రోజుల పాటు 5 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని, కళాశాల చైర్మన్ డావ పరుచూరి కృష్ణారావు తెలియజేసారు.

ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఖుషి, కార్పోరేట్ ట్రైనర్ విచ్చేసి, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఈ కార్యక్రమానికి వేదిక అవ్వడం ఎంతో ఆనందకరం అని, ఇటువంటి కార్యక్రమాలు ప్రస్తుత కాలంలో ఎంతో ఉపయోగకరమైన సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ వంటి వాటి మీద కళాశాలలోని అధ్యాపక బృందం మరియు విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ విభాగాధికారిణి శ్రీమతి టి .గంగాభవాని మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కలిపించిన ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల వారికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, రిసోర్స్ పర్సన్కి తమ అభినందనలు తెలియచేసారు.

ఈ కార్యక్రమం లో కళాశాల డైరక్టరామానేజ్మెంట్ ఎం. వి. హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరక్టర్–ఆకడమిక్స్ డావ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డావ జి. నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకూడదు: మాజీ ఎమ్మెల్యే వరుపుల.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** ప్రభుత్వం అందించే నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు. మండల పరిధి లింగంపర్తి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గురువారం స్థానిక విలేకరులకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం,నా స్వగ్రామం లింగంపర్తి లో నూకలమ్మ గుడి వద్ద. గతం లో నేను శాసన సభ్యుడిగా పనిచేసినప్పుడు ఒక బోరు కొట్టించి, సబ్మెర్సిబుల్ పంపు మోటార్ కూడా బిగించాము. ప్రస్తుతం ఆ మోటార్ కూడా పనిచేస్తుంది. అదే ప్లేస్ లో గ్రామపంచాయితీ కి సంబంధించిన 24 గంటలు వచ్చే పబ్లిక్ ట్యాప్ కూడా ఉన్నది. అయితే ఈ రోజు అదే గుడి వద్ద స్థానిక నాయకులు సూచన మేరకు, ప్రస్తుత ఎమ్మెల్యే సత్య ప్రభ ఒకలక్ష 30 వేల మండలపరిషత్ నిధులతో నూతన హ్యాండ్ పంపు కొరకు శంకుస్థాపన చేసినట్లు , లింగంపర్తి లో నూతన కాలనీ జగనన్న కాలనీ వాసుల, సత్రంపంపు వాసులు కొంతమంది ప్రజలు నా దగ్గరకు వచ్చి,బోరు, పంచాయతి ట్యాప్ ఉన్న నూకలమ్మ గుడి వద్ద నూతన హ్యాండ్ పంపు కొట్టినట్లయితే , ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతాయి. మా కాలనీలో బోరు కొట్టి హ్యాండ్ పంపు కొట్టినట్లయితే మాకు సద్విని యోగం అవుతుంది అనినాకువిన్నవించారు. నేను వెంటనే ఈ విషయం ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీదేవి , జేఈ సాయి శ్రీలక్ష్మి దృష్టికి తీసుకువెళ్ళి, నూకలమ్మ గుడి వద్ద మానేసి , ప్రజలు కోరిన చోట కొట్టించ వలసినది గా నా వంతుప్రయత్నం గా నేను చెప్పడం జరిగిందని ఆ ప్రెస్ నోట్ లో మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఈనెల 25న మాదిగల విజయోత్సవ సభ..



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5:**హలో మాదిగ... చలో అమలాపురం పేరిట ఈనెల 25న అమలాపురంలో జరిగే మాదిగల విజయోత్సవ సభను జయప్రదం చేయుటకు గురువారం గడియార స్తంభం సెంటర్లో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అమలాపురం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఆకుమర్తి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్పీ ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ డాన్ సూరి మాదిగ హాజరై మాట్లాడారు. ఈ విజయోత్సవ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తారన్నారు. అధిక సంఖ్యలో మాదిగ సోదరులు పాల్గొని మాదిగల విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.

## అప్పన్న దొర మనవడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తుమ్మలపల్లి



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి ,5:**గండేపల్లి మండలం జెడ్ రాగంపేట 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న పరిణయ ఫంక్షన్ హాల్లో జరిగిన జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన జిల్లా దివ్యంగుల అధ్యక్షుడు మండపాక అప్పన్న దొర మనవడు మొదటి పుట్టినరోజు వేడుక కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అధ్యక్షులు మరిసే రామకృష్ణ, కిర్లంపూడి మండలం అధ్యక్షులు గంధం ప్రభాకర్, గండేపల్లి మండలం అధ్యక్షులు గోన శివ,మాదారపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరావు, గోకేడ ప్రసాద్,వేణుగోపాల్,సత్తి సోమరాజు,పల్లా మల్లేపల్లి రాజు, అడబాల వీరబాబు, గోకేడ పండు,తదితరులు పాల్గొన్నారు


## కోనసీమలో 'పర్ర' పోరు: క లెక్టరేట్ వద్ద రైతుల కధనరంగం - ఆపరేషన్ పర్ర కు డిమాండ్



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5:**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్ర భూముల పరిరక్షణ కోరుతూ రైతులు కదం తొక్కారు. సముద్ర తీరప్రాంతాల్లోని పర్ర భూములను ఆక్రమించి అక్రమంగా ఆక్వా చెరువులు తవ్వుతున్నారని ఆరోపిస్తూ, వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో అమలాపురం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.

సుమారు 2వేల ఎకరాల స్వాంప్ భూములను కొందరు ఆక్రమించి రొయ్యల చెరువులుగా మార్చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కూనవరం, రామేశ్వరం మొగ ప్రాంతాల్లో సీఆర్జెడ్ నిబంధనలను తుంగలో తొక్కి ఈ అక్రమ సాగు యథేచ్ఛగా సాగుతోందని ఆరోపించారు. ఈ అక్రమ ఆక్వా చెరువుల కారణంగా ఉప్పునీరు వ్యవసాయ భూముల్లోకి చొరబడి, సారవంతమైన నేలలు నిస్సారమవుతున్నాయని తెలిపారు. ఉప్పునీటి ప్రభావంతో కోనసీమ ప్రధాన పంటలైన వరి సాగు ప్రశ్నార్థకంగా మారిందని, ఇప్పటికే లక్షలాది కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. తక్షణం చర్యలు తీసుకోకపోతే కోనసీమ వ్యవసాయం పూర్తిగా నాశనమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంలో కొల్లేరు సరస్సును రక్షించడానికి ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కొల్లేరు స్ఫూర్తితో, ఇప్పుడు కోనసీమను కాపాడేందుకు ఆపరేషన్ పర్ర నిర్వహించాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. అక్రమ ఆక్రమణదారుల జాబితాను త్వరలోనే బహిర్గతం చేస్తామని రైతు రక్షణ సమితి నేతలు స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై గళం విప్పాలని వారు కోరారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా అల్లాడ స్వామినాయుడు, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, కల్వకొలను తాతాజీ, మహాదశ నాగేశ్వరరావు, అయితాబత్తుల వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి గోపాలస్వామిఆలయం లో లక్ష తులసి పూజా మహోత్సవం



**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 5 :**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి క్షేత్రపాలకులైన శ్రీ గోపాల స్వామి వారి ఆలయంలో శుక్రవారం లక్ష తులసి పూజా మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ పూజా మహోత్సవంలో స్థానిక గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆలయ చైర్మన్ శ్రీ మెర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో శాంతి, శ్రేయస్సు కలిగిస్తాయని అన్నారు. భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

- రహదారి భద్రత చర్యలు బలోపేతం
- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5,:** రహదారి భద్రత చర్యలు బలోపేతం చేయడంతో పాటుగా, ప్రమాదాల నివారణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ వంటి చర్యలు చేపడుతూ ప్రమాద మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను ఆదేశించారు. గురువారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ, బ్లాక్ స్పాట్స్ సరిదిద్దే చర్యలు, రహదారి భద్రతా ప్రమా ణాల అమలు వంటి కీలక అంశాలను, గత సమావేశపు మినిట్స్ పై తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ భట్నవిల్లి తదితర జంక్షన్లోను అభివృద్ధి చేస్తూ ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలను బలో పేతం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమైన అనధికారిక దుకాణాలు, హాట్‌స్పాట్‌లు గుర్తిస్తూ వాటి మూలంగా ప్రమాదాలు జరగ కుండా నివారణ చర్యలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు బ్లాక్ స్పాట్స్‌లో చేపట్టిన చర్యలు, మిగిలిన పనులపై అధికారులు వివరాలు అందజేశారు.

.ప్రమాదాలు నివారణలో రవాణా, పోలీసు, ఆర్ అండ్‌బి, ఆరోగ్య శాఖలు జిల్లాలో రహదారి భద్రతను మెరుగుపరచడంలో అత్యంత కీలక పాత్ర పోషించాలని ఆయన స్పష్టం చేశారు. రహదారి భద్రత మనందరి బాధ్యతని, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటిస్తూ తమ తమ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోవాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. రోడ్లు రహదారులపై ప్రయాణించే ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసికట్టుగా పనిచే యాలన్నారు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించేందుకు తీసుకోవలసిన చర్యలను అవగాహన సదస్సుల ద్వారా విశదీకరించాలన్నారు. తర చుగా ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు నివారణకై అన్ని రహదారులపై స్పష్టమైన రోడ్డు గుర్తులు, సైన్ బోర్డులు, రిఫ్లెక్టర్లు రేడియం స్టిక్క ర్లు ఏర్పాటు చేయాలన్నారు స్పీడ్ బ్రేకర్లు ఐఆర్ సి ప్రమాణాల ప్రకారం మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. రాత్రివేళ ప్రమాదాలు తగ్గించేందుకు వీధి దీపాలు ఏర్పాటు చేసి లైటింగ్ లను పెంచాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం పై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు జరిమానాలను విధిస్తూ ప్రమాదాలను కట్టడి చేయాల న్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించే విధంగా చర్యలు డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. సీసీటీవీ స్పీడ్ గన్స్ ద్వారా డిజిటల్ పర్యవేక్షణ వ్యవస్థను అమలు పరచాలని

స్కూల్ జోన్లు, హాస్పిటల్ జోన్లలో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టాలన్నారు. ఆకస్మికంగా ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులు వెంబడి ఉన్న సమీప ఆసుపత్రుల్లో ట్రామాకేర్ సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు పాఠశాలలు, కాలేజీల్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రహదారి భద్రతా చర్యలను పటిష్టం చేయాలన్నారు. వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫి కెట్‌లు క్రమం తప్పకుండా తనిఖీలు, డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియలో నైపుణ్య పరీక్షలు కఠినతరం చేయాలన్నారు. హెవీ వాహనాలపై లోడ్ పరిమితులను నియమావళి ప్రకారం తనిఖీ చేయాలన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. జరిగిన ప్రమాదాలను ఎప్పటిక ప్పుడు విశ్లేషించడంతో పాటు రోడ్లపై జంగిల్ క్లియరెన్స్ చర్యలు చేపట్టాలని మామిడికుదురు జంక్షన్ అభివృద్ధి, అన్నంపల్లి వద్ద ఎలక్ట్రికల్ స్తంభం మార్పు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద ప్రమాదాల నివారణ చర్యలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా డిఆర్ఓ కొత్త మాధవి ఆర్ అండ్ బి ఎస్ ఈ, బి రాము, ఆర్టీవో డి శ్రీనివాసరావు డిఎం హెచ్వో దుర్గారావు దొర జాతీయ రహదారులు ఏఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకట రమణ డి.ఎస్.పి టిఆర్ఎస్కె ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గ్రామాల్లోపారిశుద్ధ్యం మెరుగుదలకు పటిష్టమైన చర్యలు

## పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ఉప కమిషనర్ వి. నాగార్జున సాగర్




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** గ్రామ పంచాయతీల్లో ఐవిఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పారిశుద్ధ్యం మెరుగుదలకు పటిష్టమైన చర్యలు చేపట్టి ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగు పరచడంతో పాటు ఇండ్లు కుళాయి పన్నులు వసూళ్ల ద్వారా గ్రామ పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి కీలకంగా వ్యవహరించాలని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ఉప కమిషనర్ వి. నాగార్జున సాగర్ గ్రామ కార్యదర్శులకు సూచించారు. గురువారం స్థానిక గోదావరి భవన్ నందు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించి పన్నుల వసూళ్లు ప్రజా సంతృప్తి స్థాయిలను పరిశుభ్రత పరంగా చేరుకునే అంశాలపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా ఐవిఆర్ ఎస్ ద్వారా డోర్–టు–డోర్ గార్బేజ్ కలెక్షన్‌పై నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలను సాధించాల న్నారు .డంప్ క్లియరెన్స్ చర్యలను సమాంతరంగా చేపట్టాలన్నారు. డ్రైన్ డీ–సిల్టింగ్‌పై వరద సంభవించే ఏరియాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామపం చాయతీల్లో డైలీ కలెక్షన్ చెత్తాచెదారాలు సేకరణ సమర్థవంతంగా చేపట్టాల న్నారు. ఐవిఆర్ ఎస్ సర్వేలు ద్వారా వస్తున్న ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుపరచడంలో క్లాప్ మిత్రాలు, పారిశుద్ధ్య కార్మికులు కీలకంగా వ్యవహరించాలన్నారు.

ఇండ్ల పన్నులు సక్రమంగా విధించి పన్ను వసూలు చర్యలు వేగవంతం చేయాలని తద్వారా పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి పాటుపడాల న్నారు .ఇండ్ల పన్ను, నీటి ఛార్జీల వసూలుకు మొబైల్ యూనిట్లు, డిజిటల్ యాప్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు .పిజిఆర్ఎస్ ఫిర్యాదుల వేగపరిష్కారం తోపాటుగా, రీ–ఓపెన్ నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

మానిటరింగ్ ప్రక్రియ కొరకు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు,, సానిటేషన్ స్టాఫ్ రూట్ రేషనలైజే షన్ వంటి అంశాల ద్వారా సంతృప్తి స్థాయిలను మెరుగు పరచాలన్నారు. గ్రామ సచివాలయాలపై పర్యవేక్షణ వ్యవస్థను, బలోపేతం చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో ఇండ్ల పన్ను, నీటి కుళాయి పన్ను వసూలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా ప్రజాభిప్రాయాలు సేకరించబడుతున్నాయన్నారు. డిపిఓ శాంత లక్ష్మి ప్రసంగిస్తూ ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు .దీని ద్వారా పథకాలు, పౌరసేవలపై ప్రజల అభిప్రాయాలు ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ, పారిశుద్ధ్యం వంటివి పై అసంతృప్తి ఎక్కువగా కనిపిస్తోందనీ దీనిపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల్లో వర్మీ కంపోస్ట్, డ్రై డేలు, ట్రైసైకిల్స్‌తో కలెక్షన్ విధానాలను ప్రోత్స హించాలన్నారు. ఐవిఆర్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పారిశుద్ధ్యం, పన్ను వసూలు వంటి గ్రామ పంచాయతీ సేవల్లో నిర్దిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

# పురోహితుని కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ



**రామచంద్రపురం/కె. గంగవరం పెన్ పవర్, ఫిబ్రవరి 5:**అనారోగ్యంతో అకాల మరణం చెందిన పురోహితుని కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అండగా నిలిచింది. కె. గంగవరం మండలం కోట గ్రామ శివాలయం అర్చకులు కొత్తలంక విద్యాధర శర్మ అనారోగ్య కారణాలతో మృతి చెందగా,ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని కూటమి నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తన తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా గురువారం రూ. 20,000ల ఆర్థిక సహాయం అందజేశారు.కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర కష్టాల్లో ఉన్న పురోహితుడు శర్మ కుటుంబాన్ని పరామర్శించి, సామాజిక బాధ్యతతో ఆర్థిక సహాయం అందించడం పట్ల అర్చకుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కూటమి పార్టీ నాయకులు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు, అలాగే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.రామచంద్రపురం నియోజవర్గంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందిస్తున్న సేవలకు సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఈ నెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి.



**కిర్లంపూడి,పెన్ పవర్, ఫిబ్రవరి 05:**ఈనెల 12 నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం కిర్లంపూడి మండల సీఐటీయూ సమావేశం సిహెచ్ రత్నం అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి జిల్లా సీఐటీయూ ఉపద్యక్షురాలు ఎరుబండి చంద్రావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రావతి మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని.కనీస వేతనం 26000 చెల్లించాలని, స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని .ఉద్యోగ భద్రత కల్పించాలని. ఉపాధిహామీ పథకానికి నిధులు కేటాయింపులు చేయాలని,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని,ఆటో కార్మికులకు హిట్ &రన్ చట్టం రద్దు చేయాలని.కోరుతూ ఫిబ్రవరి12న కిర్లంపూడి తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే సమ్మె లో అంగన్వాడీ .ఆశా. వి ఓ ఏ భవన నిర్మాణ కార్మికులు.ఆటో కార్మికులు. మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు .పంచాయతీ. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం శు భారత్నం,కె.రత్నం,పలువురు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# లింగంపర్తి లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం.

## రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని, అధిక దిగుబడులు సాధించాలి: ఎమ్మెల్యే సత్య ప్రభ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** రైతులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని, పంటల్లో అధిక దిగుబడులు సాధించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మండల పరిధి లింగంపర్తి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేసేందుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పురుగుల మందులు, ఎరువులు, విత్తనాలు, యంత్ర సామాగ్రి సకాలంలో ప్రభుత్వం రైతులకు అందిస్తుందని, అలాగే వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ, తాము పండించే పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి ఎం.వి. రాజేష్ మాట్లాడుతూ

ఎలుకలను సమర్ధవంతముగా నివారించుటకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలి అన్నారు.

ప్రస్తుతము కాకినాడ జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలోన్ మందును ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. హెక్టారుకు 10 గ్రాముల బ్రోమోడయోలోన్ మందును వాడాలని, 100 గ్రాముల విషపు ఎర తయారీకి 2 గ్రాముల బ్రోమోడయోలోన్ మందును 96 గ్రాముల నూకలు, 2 గ్రాముల నూనె కలిపి సజీవ బొరియకు 10 గ్రాముల చొప్పున పొట్లాలు (బూంది పొట్లాలలాగా) పెట్టాలని, రైతులకు మందు మిశ్రమం తయారీ విధానం గూర్చి డెమో రూపంలో వివరించారు. అనంతరం తయారు చేసిన విషపు ఎర పొట్లాలను రైతులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి , గ్రామ సర్పంచ్ చంద్రలేఖ , చిక్కాల లక్ష్మణరావు , లింగంపర్తి సొసైటీ చైర్మెన్ పెంటకోట మోహన్, టీడీపీ నాయకులు బోదిరెడ్డి గోపాలకృష్ణ, పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరరావు , వడ్డి నాగదుర్గ , గ్రామ పెద్దలు, రైతు సేవా కేంద్ర సిబ్బంది జి.నానిబాబు, ఎం. రాజకుమార్, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది: ఎమ్మెల్యే సత్యప్రభ.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుకుల సత్య ప్రభ అన్నారు. మండల పరిధి భద్రవరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి ముఖ్య అతిథి లుగా పాల్గొన్నారు.భద్రవరం గ్రామంలో రూ 42 లక్షల రూపాయలవ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సత్య ప్రభ, మేడిశెట్టి బాబి ప్రారంభించారు.

జలజీవన్ మిషన్ ద్వారా రూ37 లక్షలు రూపాయలతో నూతనముగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను రూ 5 లక్షల రూపాయల నిధులతో నూతనముగా నిర్మించిన సి సి రోడ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే గ్రామంలో కొత్త లే అవుట్ నందు లక్షా ఇరవై వేల రూపాయలు తో నూతనముగా నిర్మించనున్న చేతి పంపు కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి , ప్రజా సంక్షేమం ధ్యేయంగా కూటమి పాలన కొనసాగితోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి, లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, సర్పంచ్ జె కె సుబ్బారావు, టీడీపీ నాయకులు జిగటాపు సూరిబాబు, కొప్పుల బాబ్జీ, బొదిరెడ్డి గోపాలకృష్ణ, చిక్కాల లక్ష్మణరావు, నీలి సత్తిబాబు తదితరులు పాల్గోన్నారు.



# ఏపీ ఎం.ఎల్.టి.ఎ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గా అజయ్ కుమార్.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 5:**కాకినాడ ఏపీ ఎన్జీవో హోమ్ లొ ఆంధ్రప్రదేశ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగానిర్వహించిన ఎలక్షన్లో ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న మగాపు అజయ్ కుమార్ కాకినాడ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎలక్షన్ ఆఫీసర్ గా విచ్చేసిన అనకాపల్లి జిల్లా శంకరయ్య చేతుల మీదుగా పత్రం తీసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ ఎన్జీవో కాకినాడ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావును సన్మానించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరసింహ నాయక్,అజయ్ కుమార్ అభినందించారు.

## రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు

- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5:**రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, రైతుల కృషి వల్లనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని రాజముద్రతోనే పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మొసలపల్లి గ్రామంలో నిర్వహించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత దారుణంగా వ్యవహరించిందని విమర్శించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తీసుకొచ్చి రైతులపై భారాన్ని మోపిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి, రైతే రాజు అనే భావనతో రైతు సంక్షేమానికి అధిక ప్రధాన్యత నిస్తుందని అన్నారు.

రైతుల కృషి వల్లనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అందిస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయన్నారు. రైతుకు సంబంధించిన వివరాలు పూర్తిగా, ఖచ్చితంగా ఉన్నప్పుడే రైతు ఆమోదంతోనే పట్టాదార్ పాస్ పుస్తకం జారీ అవుతుందని వివరించారు. గత ప్రభుత్వం నాయకుల ఫోటోలకు ప్రాముఖ్యత ఇస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేసిందని, అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఎలాంటి నాయకుల ఫోటోలు లేకుండా కేవలం రాజముద్రతోనే పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం రైతుల పట్ల ఎంత నిబద్ధతతో, పారదర్శకంగా పనిచేస్తోందన దానికి నిదర్శనమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఏ.పి.ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టపర్తి భారతి, దాసరి వీరవెంకట సత్యనారాయణ, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, తహసీల్దారు చినబాబు, జడ్పీటిసి బూడిద వరలక్ష్మి, మైపాల తాతాజీ, దొమ్మేటి సాయికృష్ణ సొసైటీ చైర్మన్ లు అరిగెల సూరిబాబు, అల్లా రవి, సుంకర గణపతి, గూడాల ఫణి, రవణం రాము, ఏఎమ్ సి వైస్ చైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, రెవెన్యూ సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోటి విద్యార్థులకు 'రసజ్ఞ' కలాల కానుక



**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 5 :** విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏనుగు లక్షణ కవి సాహిత్య పీఠం, శ్రీనాథ మహాకవి సాహిత్య పీఠం అధ్యక్షులు తాడిగడప సుబ్బారావు పిలుపునిచ్చారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక పద్మనాభ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని రసజ్ఞా వాగ్దేవి తన సేవా గుణాన్ని చాటుకుంటూ తోటి విద్యార్థులకు బుధవారం పెన్నులు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా తాడిగడప సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను ఆయుధంగా మలుచుకుని రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల హెచ్ఎం రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులలో సేవా దృక్పథాన్ని పెంపొందించడం అభినందనీయమని, ఇందుకు సహకరించిన సాహిత్య పీఠాల ప్రతినిధులను, విద్యార్థిని రసజ్ఞా వాగ్దేవిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య పీఠం కార్యదర్శి బాలమురళి భద్రిరాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ అన్న ఆరోగ్య భరోసా మెడికల్ క్యాంపు

- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5:**గ్రామాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పవన్ అన్న ఆరోగ్య భరోసా అని పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ అన్నారు.

మండలం మొసలపల్లి గ్రామంలో నిర్వహించిన పవన్ అన్న ఆరోగ్య భరోసా మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పేరుతో పి. గన్నవరం నియోజకవర్గం నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. లంకల గన్నవరం గ్రామంలో పవన్ అన్న ఆరోగ్య భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొసలపల్లి గ్రామంలో కొనసాగిస్తున్నామని అన్నారు. ఆస్పత్రులకు వెళ్లలేని స్థితిలో ఉన్న పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పేద ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కూటమి నాయకుల సహకారంతో, కిమ్స్ వైద్య సంస్థ సౌజన్యంతో ఈ పవన్ అన్న ఆరోగ్య భరోసా మెడికల్ క్యాంపును ప్రారంభించడం జరిగిందని, ప్రతి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొండరాజులుబాబును దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** మండల పరిధి రమణయ్యపేట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కొండ రాజులుబాబు తీర్థమహోత్సవాలకు ఎమ్మెల్యే సత్య ప్రభ గురువారం విచ్చేశారు. గిరిజనులు ప్రతి యేటా సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్న తీర్థ జాతర మహోత్సవాలు మూడవ వారం కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కొండ రాజులు బాబు, అమ్మవారి మూల విరాట్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి , బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, పెంటకోట మోహన్, చల్లా రాజారావు, బోరా సత్యనారాయణ, ముదర కామరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ పెద్దలు , భక్తులు పాల్గొన్నారు.



## నీటి సంఘాల సమావేశానికి బయలుదేరిన నీటి సంఘ అధ్యక్షులు

జెండా ఊపి ప్రారంభించిన గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 5:**గండేపల్లి మండల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అమరావతిలో పేరడీ గ్రౌండ్స్ లో జరిగే సమావేశానికి గండేపల్లి మండల నీటి సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు అధికారులు బస్సులో బయలుదేరారు ఈ బస్సును గండేపల్లి టిడిపి గ్రామ అధ్యక్షులు బొల్లారెడ్డి రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. బయలుదేరిన వారిలో పుష్కర్ డీఈ డి మోహన్ రావు జేఈ పి హేమ సుందర్ వీఆర్వో కృష్ణ గండేపల్లి మండల నీటి సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులు మాచిన వీర్రాజు (బాబురావు) పాలకుర్తి లక్ష్మీపతిరావు గడిగట్ల ధనంజయరావు అన్నాబత్తుల అంజిబాబు పాలకుర్తి రామ్మోహన్రావు కొరిపల్లి సత్యనారాయణ పాలకుర్తి బాపిరాజు ముంగర సూర్యారావు బొల్లిన సత్యనారాయణ పోతుల వెంకన్న ముంద్రు శ్రీనివాసరావు వుండవల్లి వీరభద్రరావు మాసిన సత్యనారాయణ మొదలైన వారు బస్సులో బయలుదేరారు

## కార్యకర్తల అభిప్రాయాలకు పెద్దపీట




**✷ మండల టిడిపి అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్**

**కొత్తపేట,పెన్ పవర్,పిబ్రవరి05;**కొత్తపేట మండలంలో ప్రతి నెలా గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీ సమావేశాలు నిర్వహిస్తామని మండల టిడిపి అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ తెలిపారు. గురువారం ఉదయం కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గొలకోటి సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామస్థాయి పార్టీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా గనిశెట్టి వీరేష్ మాట్లాడుతూ, పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కార్యకర్తల అభిప్రాయాలు,సూచనలకు పార్టీ అధిష్టానం ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్యకర్తల సూచనల మేరకు గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తామని స్పష్టం చేశారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజల అవసరాలను కార్యకర్తలు తన దృష్టికి తీసుకువస్తే, వాటిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించి, పార్టీ విధానాలను ఇంటింటికీ చేరవేయాలని కార్యకర్తలను కోరారు.పార్టీ కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలతో నిరంతరం అనుసంధానం కలిగి ఉండటం ద్వారానే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ రెడ్డి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ బూసి భాస్కరరావు తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ పాడి రైతు “నెక్కంటి“ మృతి

**ఆలమూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 05;**రాష్ట్ర ఉత్తమ పాడి రైతు అవార్డు గ్రహీత, రాజమహేంద్రవరం గోదావరి డైయిరీ మాజీ డైరెక్టర్ నెక్కంటి ఆదినారాయణ(85) గురువారం వృద్ధాప్యంతో మృతి చెందారు. ఈయన ఆలమూరు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి మూడు దశాబ్దాలపాటు అధ్యక్షులుగా పని చేశారు. పాడి రైతుల పక్షాన నిలిచారు. రాష్ట్ర ఉత్తమ పాడి రైతు అవార్డును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీనివాసరావు తాడేపల్లిగూడెం యూనిట్ ఈనాడు మేనేజరుగా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు ఆనంద్ ఆలమూరులో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. నెక్కంటి ఆదినారాయణ మృతి పట్ల కొత్తపేట,మండపేట ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.



## జాతీయస్థాయి యూనివర్సిటీ తైక్వాండో పోటీలకు ఎంపికైన వైష్ణవి

**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** జాతీయస్థాయి యూనివర్సిటీ తైక్వాండో పోటీలకు అంబాజీపేట కు చెందిన కె. వైష్ణవి ఎంపికైనట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తైక్వాండో సీనియర్ కోచ్ పి. త్రిమూర్తులు తెలిపారు. కాకినాడ శ్రీ ఆదికవి నన్నయ యూనివర్సిటీ తైక్వాండో రాష్ట్రస్థాయి సెలక్షన్స్ ఈనెల 3 వ తేదీన ఏఎస్ డి ఉమెన్స్ కాలేజ్ ఆధ్వర్యంలో ఉమెన్స్ తైక్వాండో రాష్ట్రస్థాయి యూనివర్సిటీ సెలక్షన్స్ జరిగినవి. ఈ పోటీలలో అంబాజీపేట శ్రీనివాస తైక్వాండో క్లబ్, విద్యార్థిని కె. వైష్ణవి యు/72 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. వచ్చేనెల 16,17,18,19,20 తేదీలలో ఒరిస్సా రాష్ట్రంలో ఫకీర్ మోహన్ కాలేజ్ నందు జరిగే ఉమెన్స్ తైక్వాండో జాతీయస్థాయి యూనివర్సిటీ పోటీలకు వైష్ణవి ఎంపికైందని తెలిపారు. ఎంపికైన వైష్ణవి ని క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, కోచ్. పి. భార్గవి శ్రీకళ, విద్యార్థులు అభినం దించారు.



## నిరుపేద కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవడానికి తన వంతు కృషి.

-వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఫిబ్రవరి 05:** నిరుపేద కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవడానికి తనవంతు కృషి చేస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన ఆరుగుళ్ళ అప్పన్నబాబు ఇటీవల కాలంలో మరణించారు. విషయము తెలుసుకున్న మురళీకృష్ణంరాజు గురువారం అప్పన్న బాబు కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి అప్పన్నబాబు కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,కాపరపు బుజ్జిబాబు ,జెడ్డా శీను,అంబటి గణేష్,అంబటి సత్తిబాబు, మారెళ్ళ అప్పనబాబు,గంపల వారి కుటుంబ సభ్యులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## దేవాలయాల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 05:** దేవాలయాల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు మండల కేంద్రమైన ప్రత్తిపాడు గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామీ కొండపై స్వయంభుగా వెలసిన శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారి దేవాలయం క్షీణదశలో ఉన్నాదన్నారు. ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు గణపతి దేవాలయం, భద్రకాళి ఆలయం, అంజనేయస్వామి ఆలయం,యాగశాల శిధిలమై పోయాయని ఎమ్మెల్యేకి వివరించారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా జీర్ణ దేవాలయంల పునరుద్దరణకు నిధులు మంజురు చేయించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజా కింగుబాబురాజు, సభ్యులు ముక్కు సుబ్రహ్మణ్యం, బేతా ఈశ్వరరావు, సింగిలిదేవి సత్తిరాజు, రాసంశెట్టి రాజా, కందా వీరాస్వామి, తిరుపతి రావు పలువురు భక్తులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# వాడపల్లి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి విశిష్ట పూజలు






**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 5 :**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో గురువారం స్వామివారికి విశిష్ట పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడువారాల వెంకటేశ్వర స్వామి నోము నోచుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఆలయ వసంత మండపంలో నిర్వహించిన అష్టోత్రం, నిత్య కళ్యాణం పూజా కార్యక్రమాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఏడువారాల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆనందోత్సాహాలతో వెళ్లారు.అలాగే ఆలయ సన్నిధిలో నిత్యం నిర్వహిస్తున్న అన్న ప్రసాద కార్యక్రమాన్ని భక్తులు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు సముచిత ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్లసూర్య చక్రధర్ రావు తెలిపారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# బైక్ దొంగ అరెస్టు

## రూ.23 లక్షల రూపాయల విలువ చేసే 28 బైకులు స్వాధీనం

## ప్రజలు బైక్లకు డిజిటల్ , వీల్ లాక్కు, జి పి ఎస్ లు పెట్టుకోవాలి





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 5:**తూర్పుగోదావరి జిల్లాలో గత సంవత్సరం కాలంగా ద్విచక్ర వాహనాలను దొంగలిస్తూ పోలీసులకు పట్టబడకుండా వారిని ముప్పు తిప్పలు పెడుతూ తప్పించుకు తిరుగుతున్న కొత్త దొంగను ఎట్టకేలకు ప్రకాష్ నగర్ పోలీసుల ఉచ్చు లో పడ్డాడు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారం బైక్ దొంగతనాలు చేసే వ్యక్తుల మీద ప్రకాష్ నగర్ పోలీస్ ఆర్ ఎస్ కె బాజిలాల్, ఎస్సైలు, పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు . ఈనెల 4వ తేదిన జాగృతి బ్లడ్ బ్యాంకు వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా బైక్ దొంగతనాలు చేసే కొత్త దొంగ పట్టు పడ్డాడని సెంట్రల్ జోన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వై శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాకినాడ జిల్లా, పిఠాపురం, కొండప్ప వీధి కి చెందిన పసుపులేటి సీతారామలిం గేశ్వరరావు ( 45 ) ను అరెస్ట్ చేసామన్నారు. ఈ ముద్దాయి గతంలో పిఠాపురం లో బంగారం ,కార్ ట్రావెల్స్ వ్యాపారాలు చేసి నష్టాలు రావటం తో రామలింగేవి శ్వరరావు రాజమండ్రి చుట్టుపక్కల బైక్ దొంగతనాలు చేస్తూన్నడన్నారు. యునికార్న్ లు, సుజుకి అక్షిస్ లు, హీరో గ్లామర్లు, స్పెండర్ ప్లస్ లను దొంగతనాలు చేస్తూ పోలీస్ లకు పట్టుబడకుండా ఉన్నడన్నారు. ముద్దాయి మీద ప్రకాష్ నగర్ ఇన్స్పెక్టర్ అతని వద్ద నుండి మొత్తం 28 బైర్లు రికవరీ చేయటం జరిగిందని, ప్రకాష్ నగర్ పరిధిలో 12 బైక్లు, త్రీ టౌన్ పరిధిలో 11, 1 టౌన్ పరిధిలో 03 , తాళ్ళపూడి పరిధిలో 01 బైక్, సర్పవరం లో 01 బైక్, మొత్తం 28 బైక్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం 28 బైక్లు విలువ సుమారు రూ . 23 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ కే బాజీ లాల్ ఎస్ఐలు జి సతీష్, ఏస్ . నవీన్ కుమార్ హెడ్ కానిస్టేబుల్స్, ఎం దుర్గారావు, వి నాగరాజు, క్రైమ్ పోలీసులు. ప్రదీప్ కుమార్, వీరబాబు, . దుర్గాప్రసాద్ . శివ ప్రసాద్ లను జిల్లా ఎస్ పి డి. నరసింహ కిషోర్ అభినందించారన్నారు. ప్రజలు తమ బైక్లకు డిజిటల్ లాక్లు, వీల్ లాక్లు, జి పి ఎస్ లు పెట్టుకోవాలని తగు జాగ్రత్తలుతీసుకోవాలన్నారు.

# భక్తి శ్రద్ధలతో సంకట హర చతుర్థి పూజలు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 05;**సంకటహర చతుర్థి సందర్భంగా గురువారం పెదపళ్ళ బాల గణపతి, చింతలూరు, ఆలమూరు లక్ష్మీ గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, గరిక అర్చనలు చేశారు. చింతలూరు లో సంకటహర గణేశ హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం పై గ్రామపంచాయతీ అధికారులు దుకాణదారులకు నోటీసులు..



**అడ్డతీగల,పెన్ పవర్ ఫిబ్రవరి, 05:** మండల కేంద్రమైన అడ్డతీగల లో గురువారం పంచాయతీ సిబ్బంది గ్రామంలో ఉన్న ప్రతి దుకాణదారుడు కి ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, మొదలైన ఉత్పత్తులను నిషేధించాలని నోటీసులు జారీ చేశారు. ఎవరైనా ఈ నిబంధనను అతిక్రమించినచొ గ్రామపంచాయతీ వారు తీసుకొని చర్యలకు బాధ్యులు అవుతారని, పంచాయతీ అధికారులకు ప్రతి దుకాణదారులకు తెలియజేశారు. అలానే ప్రతి ఒక్కరూ వారి దుకాణాలు వద్ద డస్ట్ బిన్ ఉపయోగించాలని, చెత్తను రోడ్లపై పడవేయవద్దని డస్ట్ బిన్ లో ఉన్న చెత్తను పంచాయతీ చెత్త బండిలో ప్రతి ఒక్కరూ వెయ్యాలని, మన గ్రామాని శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని, దుకాణదారులకు పంచాయతీ అధికారులు తెలియజేశారు.

# ఆడపడుచులకు గాజులు, పసుపు కుంకుమ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా అందజేత





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 05.**తాడేపల్లిగూడెం పట్టణంలో కుంచనపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం నందు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బలుసులమ్మ జాతర సందర్భంగా పట్టణం లో మహిళలకు అమ్మవారి పూజల్లో ఉంచిన లక్ష గాజులు పసుపు కుంకుమ ను బలుసులమ్మ గుడి గాజులు పంపిణీ కార్యక్రమం చెయ్యాలి ఉదేశ్యం తో తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు బలుసులమ్మ అమ్మవారి జాతర సందర్భంగా దేవస్థానం చైర్మన్ అంజి బాబు గారి ఆధ్వర్యంలో ఆడపడుచులకు గాజులును శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి చేతుల మీదగా అందజేశారు ఆలయ నిర్వహణ శ్రీ రంగ రామాంజనేయులు గారు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ముద్రగడను కలిసిన పోతులూరు గ్రామ వైసిపి శ్రేణులు.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 05:**మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ సభ్యులు ముద్రగడను ప్రతిపాడు మండలం పోతులూరు గ్రామానికి చెందిన శెట్టి సత్తిబాబు గారి ఆధ్వర్యంలో
పోతులూరి గ్రామానికి చెందిన 20 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముద్రగడ అభిమానులు ముద్రగడ పద్మనాభంతోపాటు ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబును కిర్లంపూడి ముద్రగడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు
ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి,పార్టీ బలోపేతం గురించి పలు కీలక అంశాలను చర్చించారు. ముద్రగడ పద్మనాభం నాయకత్వంపై పోతులూరు గ్రామ శ్రేణులు తమ పూర్తి మద్దతును తెలియజేసారు.

# కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 5 :**కొత్తపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఫిబ్రవరి 7, 8, 9, 10 తేదీలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన రహదారులకు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడైంది. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొననున్నారు. ఆయనతో పాటు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారు.
నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు రూ.13 కోట్ల 85 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరగనున్నాయి. అలాగే ఒక్కొక్కటి రూ.36 లక్షల వ్యయంతో మొత్తం 24 వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి కూడా శంకుస్థాపనలునిర్వహించనున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మండలాల వారీగా వెల్నెస్ సెంటర్ల వివరాలు ఇలా ఉన్నాయి.
ఆలమూరు మండలంలో 3, ఆత్రేయపురం మండలంలో 10, కొత్తపేట మండలంలో 5, రావులపాలెం మండలంలో 6 వెల్నెస్ సెంటర్లు నిర్మించనున్నారు.
ఇదే సమయంలో పూర్తయిన రహదారులను కూడా ప్రజలకు అంకితం చేయనున్నారు. రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, తారు రోడ్డు, అలాగే ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామంలో రూ.59 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, తారు రోడ్డులను ప్రారంభించనున్నారు.

## పాక్ వచ్చినా రాకున్నా.. మేము కొలంబో వెళ్తున్నాం..
# సైలెన్స్ బ్రేక్ చేసిన టీమిండియా కెప్టెన్ సూర్య




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ లో ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ ల విషయంలో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శ్రీలంకలో ఇండియా, పాక్ మ్యాచ్ లను షెడ్యూల్ చేసింది ఐసీసీ. అయినప్పటికీ.. తాము ఇండియాతో గేమ్ ను బాయ్ కాట్ చేస్తున్నట్లు పాక్ ప్రకటించడంతో అప్పటి నుంచి అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. ఈ అంశంపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. తాము ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాడు. టోర్నమెంట్ కు ముందు ఏర్పాటు చేసిన కెప్టెన్స్ మీట్ సందర్భంగా.. పాక్ తో ఆడటానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పాడు. పాకిస్తాన్ ఆడటానికి సిద్ధంగా లేకున్నా తాము మాత్రం కొలంబో వెళ్తున్నట్లు స్పష్టం చేశాడు. అందుకోసం టికెట్లు కూడా బుక్ చేసుకున్నట్లు తెలిపాడు. మా మైండ్ సెట్ క్లియర్ గా ఉంది.. ఆడమని మేము చెప్పలేదు. అలా చెప్పింది వాళ్లు.. మా ఫ్లైట్స్ బుక్కయ్యాయి.. కొలంబో వెళ్తున్నాం.. ముందుగా యూఎస్ఏ, కెనడా తర్వాత కొలంబో కు వెళ్తాం.. అంటూ క్లారిటీ ఇచ్చాడు సూర్య. పాకిస్తాన్ జట్టు తమ షెడ్యూల్డ్ గ్రూప్ మ్యాచ్‌లో పాల్గొనడంపై అనిశ్చితి ఉన్నప్పటికీ, రాబోయే ౹20 ప్రపంచ కప్ 2026 కోసం తమ జట్టు సన్నాహాలు మారలేదని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ టోర్నమెంట్‌లో గ్రూప్ స్టేజ్ లో ఇండియా

నాలుగు మ్యాచ్‌లు ఆడుతుంది . 2026 ఫిబ్రవరి 7న ముంబైలో అమెరికాతో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న న్యూఢిల్లీలో నమీబియాతో తలపడుతుంది. ఈ రెండు మ్యాచ్ లు తర్వాత.. అత్యంత ఆసక్తి కలిగిన మ్యాచ్.. ఫిబ్రవరి 15న కొలంబోలో పాకిస్తాన్‌తో జరగనుంది, ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లో నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్ తో గ్రూప్ మ్యాచ్ లు ముగుస్తాయి. గ్రూప్ స్టేజ్ తర్వాత, ప్రతి గ్రూప్ నుండి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సూపర్ 8 కు చేరుకుంటాయి, అక్కడ వాటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. ఆ గ్రూపుల నుండి టాప్ లో నిలిచిన జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు రెండూ ముందుకు సాగితే, ఫైనల్‌లో తిరిగి మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. అయితే, అలాంటి సందర్భంలో పాక్ పాల్గొంటుందా లేదా అనే దానిపై పాకిస్తాన్ వైఖరి ఇంకా అస్పష్టంగా ఉంది.

# టీ20 వరల్డ్ కప్ వివాదం... పాక్ ప్రధానికి థ్యాంక్స్ చెప్పిన బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు

**భారత్‌తో మ్యాచ్ బహిష్కరణ నిర్ణయంపై పాక్‌కు బంగ్లాదేశ్ ధన్యవాదాలు**

**బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్‌తో మ్యాచ్ ఆడబోమని స్పష్టం చేసిన పాక్ ప్రధాని**

**టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం**

**పాకిస్థాన్ నిర్ణయంపై ఐసీసీ తీవ్ర హెచ్చరిక, పునరాలోచించుకోవాలని సూచన**




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించినందుకు నిరసనగా, భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయంపై బంగ్లాదేశ్ యువజన, క్రీడల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ హర్షం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఫేస్‌బుక్‌లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. పాక్ ప్రధాని వ్యాఖ్యలను ఆసిఫ్ నజ్రుల్ తన పోస్ట్‌లో ఉటంకించారు. "టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించినందుకు నిరసనగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని మా దేశం నిర్ణయించింది. క్రీడా మైదానంలో రాజకీయాలు ఉండకూడదు. మేం బంగ్లాదేశ్‌కు పూర్తిగా మద్దతుగా నిలవాలి" అని షెహబాజ్ షరీఫ్ బుధవారం ఇస్లామాబాద్‌లో జరిగిన కేబినెట్ సమావేశంలో అన్నట్లు నజ్రుల్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్‌తో జరగాల్సిన గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లో పాల్గొనబోమని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, పాక్ నిర్ణయంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తీవ్రంగా స్పందించింది. ఇలా ఎంపిక చేసిన మ్యాచ్‌లలో మాత్రమే పాల్గొనడం ప్రపంచ క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని హెచ్చరించింది. ఈ నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్‌పై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని, పీసీబీ పునరాలోచించుకోవాలని ఐసీసీ సూచించింది. భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం నిరాకరించడంతో, ఆ జట్టును టీ20 ప్రపంచకప్ నుంచి తప్పించారు. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలన్న బంగ్లా విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. దీంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి తీసుకున్నారు.

# బ్యాట్ పట్టుకోవటం తెలియని వాళ్లు క్రికెట్ కమిటీల్లో ఉంటారా.. ఉండాల్సింది మాజీ క్రికెటర్లు కదా



**హైదరాబాద్ పెన్ పవర్:** కనీస అనుభవం లేని వ్యక్తులు క్రీడా సంస్థలను నిర్వహించడంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. అసలు బ్యాట్ ఎలా పట్టుకోవాలో తెలియని వారు కాకుండా రిటైర్డ్ క్రికెటర్లు, అనుభవం ఉన్న వారు క్రికెట్ కమిటీలకు నాయకత్వం వహించాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. 2026, జనవరి 6న జరగాల్సిన మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) ఎన్నికలపై బాంబే హైకోర్టు స్టే విధించింది. బంధుప్రీతి, తమకు అనుకూలంగా ఉన్నవారికే పదవులు కట్టబెడుతున్నారంటూ హైకోర్టు ఎన్నికలను నిలిపేసింది. దీంతో బాంబే హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎంసీఏ, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. బాంబే హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. ఈ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లో సభ్యుల సంఖ్యను ఎందుకు ఒకేసారి భారీగా పెంచారని ప్రశ్నించారు. ఎంసీఏ తన సభ్యత్వాన్ని 300కి విస్తరించాలనుకుంటే.. ఆ స్థానాల్లో అంతర్జాతీయ రిటైర్డ్ ఆటగాళ్ల, అనుభవజ్ఞులను నియమించాలని సూచించారు. ఆటగాళ్ల వల్లే క్రీడా సంఘాలు ఉన్నాయని.. నిర్వాహకుల వల్ల కాదని చురకలంటించారు. అసలు బ్యాట్ ఎలా పట్టుకోవాలో తెలియని వారు కాకుండా రిటైర్డ్ క్రికెటర్లు, అనుభవం ఉన్న వారు క్రికెట్ కమిటీలకు నాయకత్వం వహించాలని సూచించారు. పిటిషనర్లు తమ పిటిషన్లను ఉపసంహరించుకోవడానికి అనుమతించిన సుప్రీంకోర్టు.. బాంబే హైకోర్టులోనే ఈ కేసు తేల్చుకోవాలని సూచించింది.

**అసలు వివాదం ఇదే:**

2026 ప్రారంభంలో సుమారు 400 మంది కొత్త సభ్యులను ఎంసీఏ హడావిడిగా చేర్చుకున్నట్లు వార్తలు రావడంతో ఈ వివాదం మొదలైంది. ఎంసీఏ ఎన్నికలకు ముందు మోసపూరితంగా 400 మంది చేర్చుకున్నారని ఆరోపిస్తూ భారత మాజీ క్రికెటర్, బీజేపీ నాయకుడు కేదార్ జాదవ్ బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఎంసీఏలో కొత్తగా చేరిన వారిలో చాలామంది ఎన్‌సిపి-ఎస్పీ ఎమ్మెల్యే రోహిత్ పవార్ దగ్గరి బంధువులు, వ్యాపార సహచరులు ఉన్నారని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి బాంబే హైకోర్టు.. 2026, జనవరి 6న జరగనున్న ఎంసీఏ ఎన్నికలపై స్టే విధించింది.


# వారణాసి.. 'కుంభ' ఉద్దేశమేమిటి?

**నికితా శర్మ సొగసైన చీర లుక్ ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది**



**త్రిప్తి డిమ్రీ ఆరెంజ్ దుస్తులలో గ్రేస్‌ను ప్రసరిస్తుంది**





దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి మూవీలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ యాక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. వారణాసిలో ఆయన కుంభ రోల్ లో కనిపించనున్నారు. ఇప్పటికే పృథ్వీరాజ్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఆయన రోల్ పై బజ్ కూడా క్రియేట్ అయింది. అయితే వారణాసి టీమ్ తో ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పృథ్వీరాజ్ సుకుమారన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన కెరీర్ లో కుంభ పాత్ర.. విభిన్నమైన రోల్ గా చెప్పారు. ఎవరూ అంచనా వేయలేనిదని పేర్కొన్నారు. పూర్తిగా గ్రే షేడ్స్ తో తన క్యారెక్టర్ సాగుతుందని చెప్పిన ఆయన.. సినిమాలో ఎప్పుడు ఏం చేస్తానో ప్రేక్షకులు ఊహించలేని విధంగా జక్కన్న పాత్రను డిజైన్ చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత.. వారణాసి కాకుండా కెరీర్ లో ఎక్కువగా నేర్పిన సినిమా ఏది అని హోస్ట్ అడిగిన ప్రశ్నకు పృథ్వీరాజ్ వెంటనే.. ది గోట్ లైఫ్ మూవీ అని ఆన్సర్ ఇచ్చారు. ఆ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని చెప్పిన ఆయన.. నటుడిగా చాలా నేర్పిందని చెప్పారు. అదే పలుమార్లు రిపీట్ చేసిన పృథ్వీరాజ్.. ఆ చిత్రం ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోందని ప్రస్తావించారు. దీంతో ఒక్కసారిగా ఆ సినిమాపై నెట్టింట చర్చ మొదలైంది. నిజానికి.. పృథ్వీరాజ్ కెరీర్ లోనే ది గోట్ లైఫ్ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రమని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బెన్నీ డానియల్ (బెన్యామిన్) రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఆ సినిమా తెరకెక్కింది. ఉత్తమ దర్శకుడిగా నేషనల్ అవార్డు అందుకున్న బ్లెస్సీ దర్శకత్వం వహించారు. అయితే సినిమా కోసం పృథ్వీరాజ్ సుకుమారన్ చాలా కష్టపడ్డారు. ఏకంగా 16 ఏళ్ల పాటు దీని కోసం శ్రమించారు. సినిమాలో నజీబ్ రోల్ లో ఒదిగిపోవడం కోసం ఏకంగా 31 కిలోల బరువు తగ్గారు. 72 గంటల పాటు భోజనం లేకుండా కేవలం మంచినీళ్లు మాత్రమే తాగి ఆయన షూట్ లో పాల్గొన్నారు. 2009లో ప్రకటించిన ఆ ప్రాజెక్ట్ 2018లో షూటింగ్ ప్రారంభమై, 2024లో థియేటర్లలో విడుదలైంది. దాదాపు 16 ఏళ్ల ప్రయాణం తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సర్వైవల్ థ్రిల్లర్ గా రూపొందిన బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి మంచి కలెక్షన్లు సాధించింది. పృథ్వీరాజ్ కష్టానికి ఫలితం దక్కిందని చెప్పాలి. అనేక మంది ఆయన యాక్టింగ్ పై ప్రశంసలు కురిపించారు. ఇప్పుడు హాలీవుడ్ మీడియా వేదికగా ది గోట్ లైఫ్ ఓటీటీలో పృథ్వీరాజ్ ఉందని చెప్పడం గమనార్హం కొంతమంది నెటిజన్లు దాన్ని ట్రోల్ చేస్తూ ప్రమోషన్ అంటున్నా.. మరికొందరు మాత్రం ఆయన కష్టానికి ఇది తగిన గుర్తింపును ప్రస్తావించారని అంటున్నారు. ఏదేమైనా కుంభ ఉద్దేశ్యం ఆయనకే తెలియాలి.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965